# వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

కర్నూలు

epaper.vaartha.com WWW.VAARTHA.COM : fb.com/vaartha

PUBLISHED KURNOOL FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, , KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-8-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 194, పేజీలు : 8+4 వెల : 6.50









## ఆజాదీ కా అమృత్ మహోత్సవ్..

75 Azadi Ka Amrit Mahotsav

జాతీయ జెండా అన్నది భారతదేశంలో జన్మించిన ప్రతి ఒక్కరిది.. ఇది ఒక కులానికో, మతానికో, వర్గానికో, ప్రాంతానికో, ఒక పార్టీకో చెందింది కాదు.. ఇది మన అందరిదీ... దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను ధారపోసిన ఎందరో అమర వీరుల త్యాగ ఫలం, నేటి ఈ 75 వసంతాల అమృత మహోత్సవం...



## హర్ ఘర్ తిరంగా

..జరుపుదాం ఘనంగా

స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తికావస్తున్న నేపథ్యంలో
ప్రతి భారతీయుని మదిలో స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి ఉప్పొంగేలా..

**దేశ వ్యాప్తంగా ఆగస్టు 13 నుండి 15 వరకు ఘనంగా కార్యక్రమాలు..**

ప్రతి ఇంటిపై, ప్రతి సముదాయంపై
త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా రాష్ట్రవ్యాప్తంగా
దాదాపు **కోటి** జాతీయ పతాకాల పంపిణీ..



## ఎగరాలి ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా.. ఉప్పొంగాలి జాతీయ భావం మది నిండా...

మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, భగత్‌సింగ్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, అనిబిసెంట్, లాల్ బహుదూర్ శాస్త్రి, సర్దార్ వల్లభాయ్ పటేల్, బాబూ రాజేంద్రప్రసాద్, ఉమేష్ చంద్ర బెనర్జీ, చార్లెస్ ఫ్రీర్ ఆండ్రూస్, మదన మోహన మాలవీయ, రాజ్ కుమారి అమృత్ కౌర్, సరోజినీ నాయుడు, అరుణా అసఫ్ అలీ, బేగం హజ్రత్ మహల్, దాదాబాయి నౌరోజీ, రవీంద్రనాథ్ ఠాగూర్, డా॥ బి.ఆర్. అంబేద్కర్, లాలా లజపతి రాయ్, బాల గంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్, గోపాలకృష్ణ గోఖలే, ఝాన్సీ లక్ష్మీబాయి, బాబూ జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిబా పూలే, అచ్చమ్మ చెరియన్, బంకించంద్ర ఛటర్జీ, చంద్రశేఖర్ ఆజాద్, స్వామి వివేకానంద, బిభూతి భూషణ్ దాస్ గుప్తా, పింగళి వెంకయ్య, ముట్నూరి కృష్ణారావు, టంగుటూరి ప్రకాశం పంతులు, అల్లూరి సీతారామరాజు, ఎన్.జి. రంగా, భోగరాజు పట్టాభి సీతారామయ్య, కొండా వెంకటప్పయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమ రావు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, కాశీనాథుని నాగేశ్వరరావు వంటి..

## ఎందరో త్యాగధనులు.. అందరికీ వందనాలు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## నవంబర్ నెలాఖరులోగా వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణాల్ని పూర్తి చేయాలి

### ప్రతి నెల 20లోగా బిల్లులు పంపిస్తే నిధులు మంజూరు చేస్తాం

### కొత్తగా 175 పీహెచ్‌సీ భవనాల నిర్మాణం

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి ఎంటి కృష్ణబాబు

**సచివాలయం, ఆగస్టు 12, ప్రభాతవార్త:** నవంబర్ నెలాఖరులోగా వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణాల్ని పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి ఎంటీ కృష్ణబాబు స్పష్టం చేశారు. మంగళగిరి ఏపీఐఐసీ భవనంలో శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో కృష్ణబాబు వీడియో కానఫరెన్స్ నిర్వహించారు. నవంబర్ నెలాఖరు నాటికి భవన నిర్మాణాల పూర్తికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గడువిచ్చారనాన్నరు. సీఎం ఆదేశాల మేరకు వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణం పూర్తి కావాల్సిందేననాన్నరు. నిధుల విషయంలో ఆందోళన వద్దని, బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లిస్తామన్నారు. ప్రతి నెల 20 లోగా బిల్లులు పంప్పిస్తే అంతే త్వరంగా నిధులు మంజూరు చేస్తామనాన్నరు. వర్షాలు, ఇతర కారణాల వల్ల నిర్మాణాల్లో జాప్యం జరుగుతుందన్నారు. భవన నిర్మాణాల క్షేత్ర స్థాయి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తీసుకోవాలని డిఎంహెచ్‌వోలను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు తమ జిల్లా పరిధిలో చేపట్టిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణ పనులను పర్యవేస్తుండాలన్నారు. ప్రతి నెల వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణాల ప్రగతిపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 175 పీహెచ్‌సీ భవనాల నిర్మాణం చేపట్టామని, వాటి నిర్మాణాలు కూడా గడువులోగా పూర్తియ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లును ఆదేశం చారు. కాంట్రాక్టర్లు ఆసక్తి చూపకపోతే, మరో సారి టెండర్లు పిలిచి కొత్త కాంట్రాక్టర్లుకు పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులు అప్పగించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లోనూ మౌలిక వసతుల కల్పనకు సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారనాన్నరు. కొత్త జిల్లాల డిఎంహెచ్‌వో కార్యాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు యుద్ధ ప్రాతిపదిక చర్యలు చేపట్టాలన్నారు. కార్యాలయాల ఏర్పాటుకు తక్షణం ప్రతిపాదనలు పంపిస్తే, రాష్ట్ర ప్రభుత్వం నిదులు మంజూరు చేస్తుందన్నారు. ప్రస్తుతం వరదలు కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముందని, జిల్లా కలెక్టర్‌తో పాటు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఫీవర్ సర్వే చేపట్టాలని, దీని వల్ల జ్వరాలు, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధుల హాట్‌స్పాట్‌లును సులభంగా గుర్తించ వచ్చునన్నారు. ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సాయంతో కొవిడ్ వ్యాక్సినేషన్‌ను మరింత వేగవంత చేయాలని అధికారులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జె.నివాస్, ఎపివివిపి కమీషనర్ డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ యు.స్వరాజ్యలక్ష్మీ, జిల్లా కలెక్టర్లు, డిఎంహెచ్‌వోలు, ఇతర



క్రీడాకారులతో మంత్రి కాకాణి, కలెక్టర్

## త్వరలో నెల్లూరులో జాతీయ స్థాయి క్రీడాపోటీలు

### అజాదీకా అమృత్ మహోత్సవ్‌లో మంత్రి కాకాణి వెల్లడి

**నెల్లూరు,ఆగస్టు12 ప్రభాతవార్త-విద్య:** జాతీయస్థాయి క్రీడాపోటీలను త్వరలో నెల్లూరు నగరంలో నిర్వహించేందుకు కృషిచేస్తానని,ఇందుకోసం జిల్లా ఉన్నతాధికారులు ఏర్పాట్లను పూర్తిచేయ్యాలని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా, అంతర్జాతీయ యువజన ఉత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో బాల బాలికలను జిల్లాస్థాయి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, స్విమ్మింగ్, బ్యాడ్మింటన్ క్రీడల్లో పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ కెవిఎన్.చక్రదర్‌బాబు, నుడా చైర్మన్ ద్వారకానాద్, జెడ్పీ చైర్మన్ ఆనం ఆరుణమ్మ, కార్పొరేషన్ మేయర్ స్రవంతి, డిఎస్‌డిఓ చీఫ్‌కోచ్ యతిరాజ్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు చాలా రోజుల అనంతరం క్రీడాకారుల కలిసి గడపటం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. అలాగేక్రీడాకారులను ప్రోత్సహించటంలో జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉండటం అభినందనీ యమన్నారు.

నెల్లూరు నగరంలో జాతీయస్థాయి క్రీడాపోటీలను నిర్వహించేందుకు కృసిచేస్తామని, ఇందుకోసం కలెక్టర్, జెడ్పీ చైర్మన్ లు ప్రతిపాధలను పంపాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కెవిఎన్.చక్రధర్‌బాబు మాట్లాడుతు నేటి యాంత్రిక జీవితంలో అలసిన దేహాలకు క్రీడలు మనో ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ప్రతి రోజు క్రమం తప్పక వ్యాయామంతో శారీరక రుగ్మతులు దూరమౌతాయని పేర్కొన్నారు. అందరూ చిన్న తనంలోనే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని కోరారు. జెడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతు మంత్రి కాకాణి ఆదేశాల మేరకు త్వరిత గతిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు అందరూ వారి వారి ఇండ్లపై నేటినుండి 15వరకు జాతీయ జెండాను ఎగురవేసి 75 వసంతాల సంబరాల్లో బాగస్వాములు అవ్వాలన్నారు. మేయర్ స్రవంతి మాట్లాడుతు నగరంలో భారీ స్థాయిలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించటం గర్వకారణమన్నారు. జాతీయస్థాయి పోటీల నిర్వహణకు తమ తరపునుండి అన్నీ సౌకర్యాలు కల్పిస్తామ న్నారు. అనంతరం పోటీలను లాంచనంగా ప్రారంభించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి వారికి బహుమతులు అందజేశారు. తొలుత యువజన దినోత్సవాన్ని పుస్కరించుకుని మంత్రి, కలెక్టర్లు వివేకనందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, కోచ్‌లు, డిఎస్‌డిఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించిన గవర్నర్ హరిచందన్



స్వాతంత్ర్య సమరయోధులను సత్కరిస్తున్న ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** భారత స్వాతంత్ర్య ఉద్యమం ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలిచిందని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. మహాత్మగారధీజీ నేతృత్వంలో అహింసాయుతంగా సాగిన ప్రజా ఉద్యమం,ఇతర వీరులు చేసిన త్యాగాలు జాతి మరువలేని దన్నారు. 75వ ఏళ్ళ స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలను ప్రధాని నేతృత్వం లో ఆజాదికా అమృతోత్సవంగా నిర్వహించుకోవడం ప్రజలందరికి గర్వకారణమన్నారు. విజయవాడ నిర్వహించిన ఆజాదికా అమృతోత్సవం లో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పలువురు దివంగత స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. భారత జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య మనుమరాలు సుశీలా దశరధరామ్, స్వాతంత్ర్య సమరయోధులు కోపల్లె హనుమంతరావు మనవడు హనుమంతరావు, కాకాని వెంకటరత్నం మనవడు కాకాని విజయ్ కుమార్, అయ్యదేవర కాళేశ్వరరావు మనవడు ఇవటూరి కృష్ణకుమార్, చింతకాయల బుల్లమ్మ, సత్యనారాయణ దంపతులు కుమారుడు చింతకాయల చిట్టిబాబు, పసల కృష్ణకుమారి అంజలక్ష్మి మనవరాలు బోగిరెడ్డి ఆది లక్ష్మి, పెనుమత్స సుబ్బన్న భార్య శ్యామలను గవర్నర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ హరిచందన్ మాట్లాడుతూ ఆజాదిగా అమృతోత్సవాలు నేటి తరానికి జాతీయ స్ఫూర్తి కావాలన్నారు. మన స్వాతంత్ర్య దేశాన్ని ప్రపంచంలో అతిశక్తివంతంగా చేసుకోవాలన్నారు. ప్రజలంతా 75వ స్వాతంత్ర్యదినోత్సవాల సందర్భంగా ఈ నెల17వ తేది వరకు ప్రతి ఇంటిపై తివ్రర్ణ పతాకం ఎగురవేయాలన్నారు. మంత్రి జోగి రమేష్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఎంఎల్‌ఏ మల్లాది విష్ణువర్ధన్ రావు జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, పోలీస్ కమిషనర్ క్రాంతి రానా టాటా, రాజ్ భవన్ ఉప కార్యదర్శి సన్యాసిరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థుల హర్‌ఘర్ తిరంగా భారీ ర్యాలీ

**భీమవరం, ప్రభాతవార్త :** ఎటు చూసినా త్రివర్ణ పతాకం రెపరెపలు.. వేలాది జాతీయ జెండాలను పట్టుకుని దేశ భక్తిని గుండె నిండా నింపుకునో జై భారత్ మాతాకు జై' నినాదాలతో విష్ణు విద్యాసంస్థల విద్యార్థులు చేపట్టిన ర్యాలీ అందరినీ ఆకట్టుకుంది. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా విష్ణువిద్యా సంస్థల ఆధ్వర్యంలో వేలాదిగా విద్యార్థులు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టారు. భారీ జాతీయ జెండాను ప్రదర్శిస్తూ విద్యా సంస్థల నుండి బివి రాజు సర్కిల్ వరకూ భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో జాతీయ జెండా చేత బట్టుకుని పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్ర మాలతో విష్ణు కళాశాల విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు ఆనాటి స్వాతంత్ర్యపోరాట స్ఫూర్తిని నింపాయి. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మునిచే రెండవ బార్డోలిగా పిలువబడిన భీమవరంలో స్వాతంత్ర్య పోరాట సమయంలో ఎందరో త్యాగాలు చేశారన్నారు. తెలుగు వారు గర్వించదగ్గ మన్యంవీరుడు అల్లూరి మనప్రాంతం వారు కావటం గర్వకారణమన్నారు. బానిసత్వం నుండి విముక్తి కోసం ఎందరో మహనీయులు త్యాగాలతో మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకోగలుగు తున్నామన్నారు.





## తెలుగుదేశంలో ఆగస్టు అలజడి!

### వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఆగస్టు వచ్చిందంటే చాలు టీడీపీ నేత చంద్రబాబునాయుడుకు, ఆయన అనుచర బృందానికి ఒకటే అలజడి, ఆందోళన, ఆయన కొడుకు లోకేష్, ఇతర నారా కుటుంబ భజన సంఘం సభ్యులకు 27 సంవత్సరాల నాటి ఘటనలే గుర్తు కొస్తున్నాయని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి వివరించారు.. ఆగస్టు 15వ తేదీ దగ్గర పడుతున్న కొద్దీ భారదేశంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఉత్సాహం ఓ వక్క మిన్నంటుతున్నాయన్నారు. అయితే... ఆగస్టుకు సంబంధించిన ఆందోళన, అలజడి మాత్రం చంద్రబాబు, ఆయన భజన బృందంలో కనిపిస్తోందన్నారు. అప్పుడు సొంత పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకి వెన్నుపోటు పొడిచి ఆయన నుంచి అధిఆకరం అడ్డుగోలుగా చంద్రబాబు గుంజుకున్న విషయం టీడీపీ నేతల కళ్లకు కనిపిస్తోందన్నారు. చంద్రబాబు బుర్రకు పదునెంతో హైదరాబాద్ హుస్సేన్ సాగర్ సాక్షిగా వైశ్రాయ్ హోటల్ శిబిరం పర్యవసానాలు నిరూపించాయని పేర్కొన్నారు. అప్పటి నుంచి 2004 వేసవి వరకు సాగిన చంద్రబాబు విన్యాసాలు తెలుగుదేశం శ్రేణుల్లో తమ కొత్త నేత తెలివితేటలపై



అచంచల విశ్వాసం నింపాయని పేర్కొన్నారు. ఇదంతా పాత కథ, విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ఏదో ఒడ్డున పడేస్తాడని తెలుగు ప్రజలు 2014లో చంద్రబాబుకు చివరిసారిగా అధికారం అప్పగించారన్నారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా మార్చారు చంద్రబాబు, ఆయన సలహా బృందం సభ్యులు అని పేర్కొన్నారు. అధికారం పోయాక మూడో ఆగస్టు వచ్చిందని వివరించారు. మళ్లీ పాత దిగులు, ఆలోచన, అధికారం లేనప్పుడు ఆగస్టు నెలే చంద్రబాబు బృందానికి అక్రమ చర్యలకు అనుకూల సమయంలా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు వెన్నుపోట్లకు, కుట్రలకు అనువైన ప్రాంతంగా లేదున్నారు. ఇదే టీడీపీ నేతలకు కొత్త పూనకం తెప్పిస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపైనా, రాష్ట్ర ప్రభుత్వంపైనా మతి తప్పి నోటికొచ్చినట్టు అభాండాలు వేస్తున్నారన్నారు.

ప్రజలేమో అసలు ప్రతిపక్షం పిలుపులకు స్పందించడం లేదన్నారు. సంక్షేమాంధ్ర ప్రదేశ్‌లో పచ్చ చొక్కాల ఆటలు సాగడం లేదని, దీంతో వారు పాలకపక్షంపై కులం పేరుతో, అవినీతి పేరుతో నిందలు మోపుతున్నారన్నారు. ఆ ఆగస్టు నెల పూర్తయ్యే వరకు తెలుగుదేశం నేతలకు నిప్పులు మీద కూర్చున్నట్టి ఉంటోందని పేర్కొన్నారు. అధికారం లేదనే ఆక్రోశంతో వారు చేసే విన్యాసాలు, చెప్పే మాటలు రాజకీయ ఉన్మాదానికి చిహ్నాలు మాత్రమేనని వివరించారు. చంద్రబాబు తొలిసారి గద్దెనెక్కిన రోజు సెప్టెంబర్ ఒకటి వచ్చే వరకు తెలుగుదేశం పిచ్చి చేష్టలకు అంతు ఉండదేమోనని పేర్కొన్నారు. ఇప్పుడు కుట్రలకు, వెన్ను పోట్లకు అవకాశం లేని ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకోవం చంద్రబాబు ముఠాకు పిచ్చెక్కిస్తోందని విజయసాయిరెడ్డి వివరించారు.

## ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా నదిలకి వరద నీరు వచ్చిచేరుతుందివ.ఈ నీరుకు దిగువ భారీగా రావడంతో విజయవాడ ప్రకాశ ం బ్యారేజీ వద్ద నీటిమట్టం భారీ పెరిగింది.దాంతో ఇరిగేషన్,కృష్ణా కెనాల్స్ అధికారులు అప్రమత్తమయ్యారు.పున్నమి ఘాట్‌తో సహా అన్ని స్నాన ఘట్టాల వద్దకు సందర్శకులను,భక్తులను అనుమతించడం లేదు. నదికి ఇరువైపులా పోలీసు పికెటింగ్‌ను ఏర్పాటు చేసారు. బ్యారేజీలోని మొత్తం గేట్లును ఎత్తి 4.44లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.కెనాల్స్‌కు నీరును విడుదల చేస్తున్నారు.ఆనకట్టుకు వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో విజయవాడ నగరంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించారు. కృష్ణలం, భూపెష్ గుప్తా కాలనీ, రామ లింగేశ్వరనగర్ తదితర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసారు.వరద సహాయక శిబిరాల్లో ఆశ్రితులకు అవసరమైన అన్ని మౌలికవసతులు., ఆహారం,పాలు,వైద్యం వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు.



## పెరుగుతున్న భక్తులు-సరిపోని గదులు!

### వసతికల్పనకు ప్రత్యామ్నాయంపై టిటిడి దృష్టి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శనం కోసం రోజువారీగా లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తుండటంతో వసతికోసం గదులు సరిపోవడం లేదు. కొండపైకి 50వేలమంది భక్తులు వస్తేనే గదులుదొరకని క్లిష్టపరిస్థితులు ఎదురవు తున్నాయి. అలాంటిది 70వేలమంది నుంచి 90వేలమంది వరకు భక్తులు ప్రతిరోజూ తిరుమలకు వస్తుంటే వసతి సౌకర్యం ఏమేరకు కష్టమవుతుందో అర్థమవుతుంది. ఒకప్పుడు రోజుకు 40వేలమంది వరకు వచ్చే భక్తుల సంఖ్య గత రెండు దశాబ్దాలుగా భారీగా రెట్టింపవుతోంది. రోజుకు సరాసరి 90వేలమంది భక్తులు కొండకు చేరుకుంటున్నారు. తిరుమలలో పూర్తిస్థాయిలో అతిథిగృహాలు, కాటేజీ గదులు సుమారు 7వేల వరకు ఉన్నాయి. ఈ గదుల్లో 35వేలమంది వరకు భక్తులు బసచేసే సౌకర్యం ఉంది. ఆ పై భక్తులు తిరుమలకు వస్తే వసతి దొరకని పరిస్థితి. సాధారణరోజుల్లోనేగాక వారాంతంలో భక్తులు లక్షమందికిపైగా చేరుతున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో రోజువారీగా 2వేల వరకు గదులు భక్తులు బుక్‌చేసుకుంటున్నారు. రెండేళ్ళ తరువాత తిరుమలకు భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపయ్యింది. ఎక్కువసంఖ్యలో భక్తులు కొండపైకి వస్తుండటంతో గదిని పొందిన భక్తులు 24గంటల్లో ఖాళీ చేస్తే ఆ తరువాత మరొకరికి గదులు కేటాయించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ప్రత్యేక పర్వదినాల్లో భక్తులు మరింతమంది కొండకు వస్తే ఖాళీస్థలాల్లో, కాటేజీ వరండాల్లో, పార్కుల్లో బసచేయడం తప్ప మరొకటి లేదు. తరచూ భక్తులు గదుల కోసం గంటల తరబడి వేచిఉండాల్సి వస్తోందని టిటిడి అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు.



తరువాత కర్నాటక, తెలుగురాష్ట్రాల నుంచి భక్తుల సంఖ్య ఎక్కువగా వుంటుందనేది టిటిడి వర్గాల అంచనా. ఇలా తమ కష్టాలు తీరిన వెంటనే ఉన్నంతలో ఆ దేవుని దర్శనం చేసుకుని మొక్కులు తీర్చు కునేందుకు వస్తుంటారు. ప్రతి భక్త కుటుంబం ఒకరాత్రి తిరుమలలో నిద్రిస్తే తమ మొర ఆ దేవదేవుడు వింటాడని, అంతేగాక పవిత్రమైన పుణ్య క్షేత్రంపై బసచేస్తే తమ కష్టాలు తీరి పోతాయనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సామాన్య భక్తులు రద్దీకి తగ్గట్లు తిరుపతిలోనూ భక్తులకు వసతి కల్పించే యోచనతో టిటిడి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

ఇప్పటికే తిరుపతిలో శ్రీనివాసం, మాధవం. విష్ణునివాసంతోబాటు ఉచిత సత్రాలు ఉన్నాయి. ఈ అన్నిచోట్ల సుమారుగా 20వేలమందికి పైగా భక్తులు బస చేయవచ్చు. ఇక్కడ గదులు కూడా టిటిడి నిర్వహణ భేష్‌గా వుంటుంది. మరీ తిరుమలలో నూతన భవనాలు, అతిధిగృహాల నిర్మాణానికి ప్రభుత్వం, హైకోర్టు అనుమతిలేకపోవడంతో అందుబాటులో ఉన్న వసతి సదుపాయాలపై భక్తులు ఆధారపడక తప్పడంలేదు.

తిరుమలలో వసతి సదుపాయం పొందుతున్న భక్తులు 180శాతంగా నమోదవుతుండటం గదుల అవసరం ఏమేరకు ఉందో తెలుస్తుంది. ఇప్పటికే తిరుమలకు సాధారణ సర్వదర్శనాలు అనుమతినిస్తున్నారు. ఎలాంటి దర్శన టోకెన్, టిక్కెట్లు లేకున్నా భక్తులకు వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనికిఅనుమతించి ,వీలును బట్టి దర్శనం చేయిస్తున్నారు. రానున్న రోజుల్లో టైమ్ స్లాట్ సర్వదర్శనం టోకెన్లు పునరుద్ధరణ చేసి జారీ చేసినా దర్శన సమయానికి రెండుగంటల ముందు తిరుమలకు చేరుకుని సాఫీగా ప్రశాంతంగా వెంకన్న దర్శనం చేసుకోవాలని టిటిడి వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

**తిరుపతిలోనూ భక్తులకు వసతిపై దృష్టి:** హిందు భక్తులు తమ మొక్కుబడులు చెల్లించుకునేందుకు ముడుపుకట్టి కొండకు వస్తుంటారు. ఇలాంటి మొక్కుల్లో తమిళనాడు



## తిరుమలలో వైభవంగా శ్రావణ ఉపకర్మ

**తిరుమల,ఆగస్టు 12ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన శ్రావణ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఉదయం శ్రీకృష్ణస్వామిని భూవరాహస్వామి ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్ళారు. అక్కడ ఆలయంలో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం, పసుపు విశేషుగంధద్రవ్యాలతో కలిపి అభిషేకం చేశారు. అనంతరం శ్రీకృష్ణ స్వామి వారికి నూతన యజ్ఞోపవీతం సమర్పించి ఆస్థానం నిర్వహించారు. అక్కడ నుంచి మళ్లీకృష్ణస్వామిఊరేగింపుగా మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఓ ఎం.రమేష్‌బాబు, అర్చకులు పాల్గొన్నారు.



మృత్యుంజయస్వామికి వెండిఉరువులను అందిస్తున్న అమెరికా వాసులు

## మృత్యుంజయస్వామి, పాతాళ వినాయకునికి వెండి కిరీటం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దేవుళ్ళకు దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులు వితరణలో ఇస్తున్నారు. గతంలో మూల విరాట్టుకు బంగారు ఆభరణాలను అందించిన భక్తులు ప్రస్తుతం పరివార దేవతలకు వెండి తొడుగులు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆలయంలో వెలసిన మహిమాన్వితమైన మృత్యుంజయస్వామి అలాగే ఆలయ పురాణంలో ప్రముఖంగా పేర్కొన్న పాతాళ వినాయకునికి అమెరికా వాసులు సుమారు రూ.6లక్షల విలువ చేసే వెండి ఉరువులు అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో స్థిర పడిన తెలుగు వారు సీతామహాలక్ష్మీ కుటుంబసభ్యులతో ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శించుకున్నారు. గతంలో కూడా వారు శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకొని మొక్కులు మొక్కుకున్నారని తెలిసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం మొక్కులు తీర్చుకొనుటకు వచ్చినట్లు వివరించారు. సీతామహాలక్ష్మీ సుమారు రూ.6లక్షల విలువ కల్గిన వెండి నాగపడగలను తయారు చేయించి తెచ్చారు. దానిని ఆలయధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబులకు అందించారు. అలాగే పాతాళ వినాయకునికి మరో వెండి ఉరువులు అందించారు. ఈ కార్యక్రమాలలో ధర్మకర్తల మండలి సభ్యులుమున్నారాయల్, జయశ్యామ్ రాయల్ ప్రత్యేకాహ్వానితులు పవన్‌కుమార్, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, గోవిందరెడ్డి, గోపి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దాతలకు ధర్మకర్తల మండలి తరఫున ప్రత్యేకాశీర్వచనాలు, దేవస్థానం తరఫున తీర్థ ప్రసాదాలు అందించారు. నూతనంగా అందించిన వెండి తొడుగులను స్వామి అమ్మవార్ల పాదాల చెంత ఉంచి పూజలు జరిపి మృత్యుంజయస్వామికి అలంకరించారు.



సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలుపుతున్న ఎంపీడీవోల సంఘం నాయకులు

## 237 మంది ఎంపిడిఓలకు డిప్యూటీ సిఇఒలు,డిడిఒలుగా ఒకే సారి పదోన్నతి

### సిఎం జగన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీడీవోల సంఘనాయకులు

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 237 మంది ఎంపీడీవోలకు డిప్యూటీ సీఈవోలు,డీడీవోలుగా ఒకే సారి పదోన్నతిని కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వీరంతా దాదాపు 25 ఏళ్ల పదోన్నతి కోసం ఎదురు చూస్తున్నారు.తమకు అనూహ్యంగా పదోన్నతిని కల్పించిన సీఎం జగన్‌కు రాష్ట్ర ఎంపీడీవోల సంఘం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు హర్ష ప్రకటించారు.వారు నేడు సీఎం జగన్‌ను కలుసుకుని ఆయనకు ఉచితరీతిన కృతజ్ఞతలు తెలిపారు.సీఎం జగన్‌ను వారు ఘనంగా సత్కరించారు.పాదయాత్ర, ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకున్నందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఏపీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు కాకర్ల వెంకటరామిరెడ్డి, ఎంపీ డీవోల సంఘం అధ్యక్షుడు వై.బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి జీవీ నారాయణరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డిట్ట, కన్వీనరు కెఎన్‌వీ ప్రసాదరావు, సంయుక్త కార్యదర్శి శ్రీనివాసరావులు సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## విద్యాసంస్థలకు రెండో శనివారం శెలవు రద్దు

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈ నెల 13వ తేది సెకండ్ సాటర్‌డే శెలవును రద్దు చేసింది.భారత 75వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఆజాదీ కా అమృతోత్సవాలను ఈ నెల 15న ఘనంగా నిర్వహించడానికి, విద్యార్థులందరి భాగస్వామ్యాన్ని పెంచడానికి సన్నాహ కార్యక్రమాల కోసం ఈ నెల 13వ తేది రెండో శనివారాన్ని పనిదినంగా పరిగణిస్తు పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడి యట్ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ అయ్యాయి.75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న పెద్ద ఎత్తున సంబరాన్ని నిర్వహించడానికి ఆజాదీ కా అమృతోత్సవాల పేరిట కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కార్యక్రమాలను రూపొందిం చారు.ఈ ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రంలో హర్‌ఘర్ జెండా కార్యక్రమం చేపట్టారు. పలు కార్యక్రమాలకు రూపకల్పన చేసారు.ఈ నెల 13,14 తేదిలు రెండో శని వారం,ఆదివారం సెలవు దినాలుగా ఉండడంతో సన్నాహక కార్యక్రమాలకు ఆటంకంగా మారింది.విద్యార్థులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రిహార్సల్ వంటివి చేయించాల్సి ఉంటుంది. అందుకని రెండో శనివారం సెలవు దినాన్ని పని దినంగా కొనసాగించాని పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ కమిషనర్లు ఎస్,సురేష్‌కుమార్,ఎంవి శేషగిరిబాబులు ఉత్తర్వులు జారీ చేసారు. జూనియర్ కాలేజీలకు రెండో శనివారానికి బదులు మూడో శనివారాన్ని సెలవు దినంగా ప్రకటించాలని ఇంటర్మీడియట్ విద్యాకమీషనర్, రీజినల్ జాయింట్ డైరెక్టర్లుకు ఉత్తర్వుల్లో సూచించారు.

## అనంతబాబు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన కోర్టు

**రాజమహేంద్రవరం,ఆగస్టు 12, ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మాజీ డ్రైవర్ హత్య కేసులో నిందితుడు, అధికార పార్టీ ఎమ్మెల్సీ అనంతబాబు బెయిల పిటిషన్‌ను శుక్రవారం తిరస్కరించింది.ఆగస్టు 16న బెయిల పిటిషన్‌పై వాదనలు వినే అవకాశం ఉన్నట్లు తెలిసింది.శుక్రవారం కోర్టుకు హాజరైన అనంతబాబు.అనంతబాబుపై ఉన్న రిమాండ్ గడువు శుక్రవారంతో ముగియడంతో ఆగస్టు 26 వరకు రిమెండ్ పొడిగిస్తూ కోర్టు ఆదేశాలు.హత్య కేసుపై పోలీసులు ఛార్జ్‌షీట ఫైల్ చేయకుండా మీనమేషాలు లెక్కపెడుతూ నిందుతుడికి బెయిల్ వచ్చేలా సహకరిస్తున్నారని ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు ఆరోపించారు.ఈ నెల 20లోపు చార్జ్‌షీట ఫైల్ చేయని పక్షంలో నిందితుడు అనంతబాబుకి బెయిల్ వచ్చే అవకాశం ఉందని న్యాయవాది సుబ్బారావు తెలిపారు.



# జిల్లా మరింత అభివృద్ధికి సమన్వయంతో విధులు

**- ఇన్‌ఛార్జి మంత్రి ఉషశ్రీ చరణ్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిల వెల్లడి**

**చిత్తూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త:** జిల్లాను మరింత అభివృద్ధి చేయడానికి సమన్వయంతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఉషశ్రీ చరణ్, డిప్యూటీ సిఎం నారాయణస్వామి, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు పిలుపునిచ్చారు. జిల్లా సచివాలయంలో శుక్రవారం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఉషశ్రీ చరణ్, డిప్యూటీ సిఎం నారాయణస్వావమి, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీరు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి అధికారుల వరకు సమన్వయంతో విధులు నిర్వహించి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జిల్లాను అగ్రస్థానంలో నిలపడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పథకాల అమలులో జిల్లా ఇప్పటికే అగ్రస్థానంలో వుందని ఈ స్థానంను మరింత మెరుగు పరచడానికి కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో నాడు-నేడు పనులను త్వరితంగా పూర్తి చేయడానికి చర్యలు చేపటాలన్నారు. జిల్లాలో రహదారుల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని భూసేకరణలో వున్న సమస్యలను త్వరితంగా పరిష్కరించాలని కలెక్టర్ హరినారాయణన్‌ను మంత్రులు ఆదేశించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలపై సత్వరం స్పందించి ఆర్థికేతర అంశాలను అక్కడికక్కడే పరిష్కరించాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌళిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతు భరోసా కేంద్రాలు, వెస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు, సచివాలయ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. భూముల రీ-సర్వే పనులను గడువు కంటే ముందుగా పూర్తి చేయడానికి ప్రణాళికతో ముందుకు వెళ్ళాలన్నారు. అటవీ, ఇనాం, దేవాదాయ భూముల సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విభజనతో జిల్లా కేంద్రం చిత్తూరుతో పాటు ఇతర ప్రాంతాల్లో జాబ్ ఓరియంటెడ్ కోర్సులతో కూడిన కళాశాలల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కలెక్టర్ హరినారాయణన్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్, ఎస్పీ రిశాంత్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, డిఆర్ఓ రాజశేఖర్, ఎస్ఇలు చంద్రశేఖర్‌రెడ్డి, దేవానందం, వెంకటరమణ, విజయ్‌కుమార్‌లు, సిపిఓ ఉమాదేవి, ఎస్ఎస్ఎ పిఓ వెంకటరమణారెడ్డి, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ, హౌసింగ్ పిడి పద్మనాభం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పులిచింతల నుండి ఆంధ్రప్రదేశ్‌కు పరవళ్లు తొక్కుతున్న కృష్ణానది

**- ప్రస్తుత నీటిమట్టం 166 అడుగులు (సామర్థ్యం 175 అడుగులు**

**- ఇన్‌ఫ్లో 3.95 లక్షల క్యూసెక్కులు - అవుట్‌ఫ్లో 3.59 లక్షల క్యూసెక్కులు**

**జగ్గయ్యపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త :** పులిచింతల ప్రాజెక్టు నుండి దిగువున ఆంధ్రప్రదేశ్‌కు భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. శుక్రవారం రాత్రి గం.8లకు ఇన్‌ఫ్లో 3.95 లక్షల క్యూసెక్కులుగా, అవుట్‌ఫ్లో 3.59 లక్షల క్యూసెక్కులుగా రికార్డు అయిన్నట్లు అధికారులు తెలిపారు. డ్యామ్ నీటిమట్టం 53.34 మీటర్లు (175 అడుగులు) కాగా ప్రస్తుతం మొత్తం 50.64 మీటర్లుకు (166.14 అడుగులకు) చేరుకుంది. డ్యామ్ సామర్థ్యం మొత్తం 45.77 టిఎంసి ఉండగా 33.09 టిఎంసికి చేరుకుంది. స్పిల్‌వే 14 రేడియల్ గేట్లను 3.5 మీటర్లకు ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. దీంతో కృష్ణానది పరవళ్ళు తొక్కుతోంది. రేడియల్ గేట్లు ద్వారా 3,53,858 కూసెక్కుల నీరు పిహెచ్ 6,000 క్యూసెక్కుల వంతున మొత్తం 3.59 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతున్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఇఇ మీడియాకు సమాచారం విడుదల చేశారు. కృష్ణానది వరదల దృష్ట్యా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుం -ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాన ఉభయ తెలుగు రాష్ట్రాల సరిహద్దు గ్రామమైన ఎన్‌టిఆర్



ముక్త్యాల గ్రామంవద్ద అంతకంతకు వరద పెరుగుతుండటంతో పోటెత్తుతున్న కృష్ణానదిని పరిశీలిస్తున్న ఏపి ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను.

జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్త్యాల వద్ద కృష్ణానది ఉగ్రరూపాన్ని శుక్రవారం ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయ భాను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు ఉదయ భాను వెల్లడించారు. పులిచింతల దిగువునగల జగ్గయ్యపేట, రావిరాల, వేదాద్రి, నందిగామ, కంచికచర్ల, ఇబ్రహీంపట్నం వరకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ద్వారా తెలియజెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. ఇటీవల గోదావరి వరద వచ్చిన ప్రాంతాలను సిఎం జగన్మోహనరెడ్డి స్వయంగా చూశారని, ప్రజలంతా వరదల సమయంలో వాగులు, వంకలు దాటకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు వాటిల్లలేదని, ప్రభుత్వం అన్ని రకాలుగా ముందస్తు చర్యలు తీసుకున్నదని స్పష్టం చేశారు.



# సమరయోధులను స్మరించుకుందాం

**- నాటి ఎందరో ప్రాణత్యాగ ఫలితమే .. నేటి మన స్వేచ్ఛ**

**సచివాలయం, ఆగష్టు 12, ప్రభాతవార్త :** ఎంతోమంది త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం వచ్చిందని, సమరయోధులను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తాడికొండ ఎమ్మెల్యే, వైసీపీ అధికార ప్రతినిధి డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. శుక్రవారం తుళ్ళూరులో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. త్రివర్ణ పతాకాన్ని చేతబట్టి భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ నేటి మన స్వేచ్ఛ...నాటి ఎందరో ప్రాణత్యాగ ఫలితమేనన్నారు. స్వాతంత్ర్యం వచ్చి75ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా గుర్తుగా ప్రతి ఇంటా జెండా పండుగ జరగాలన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలు భావితరాల వారికి మార్గదర్శకాలన్నారు. స్వాతంత్ర్య సమరంలో అమరులైన వీరుల జీవితగాధలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగంచేసి అమరులైన యోధులను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆంగ్లేయుల బానిస సంకెళ్ళనుంచి భారతీయులకు స్వేచ్ఛ లభించి 75సంవత్సరాలు వచ్చాయన్నారు. ప్రతి విద్యార్థిలో ఇప్పటి నుండే దేశభక్తి ఇమిడి ఉండాలన్నారు.

# సుదూరప్రాంతాల నుంచి తరలి వస్తోన్న భక్తజనం

**బారాషాహీద్ దర్గాలో తహలీల్ ఫాతెహా - 4వ రోజు మొక్కులు తీర్చుకున్న భక్తులు**

**నెల్లూరుటౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలో జరుగుతున్న ఈనెల 9వ తేది ప్రారంభమైన బారాషాహీద్ స్వర్ణాల చెరువు రొట్టెల పండుగ శుక్రవారానికి 4వ రోజుకి చేరుకుంది. కరోనా వైరస్ విరామం అనంతరం తిరిగి రొట్టెల పండుగ అధికారికంగా జరుపుతుండటంతో సుదూర ప్రాంతల భక్తుల రొట్టెలు మార్చుకునేందుకు తరలివస్తున్నారు. శుక్రవారం స్వర్ణాల చెరువులో మొక్కులు తీర్చుకునేందుకు రొట్టెలు పరస్పరం మార్చుకోవడం జరిగింది. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 9గంటలకు దర్గాలో మతపెద్దలు భక్తులకు తహలీల్ ఫాతెహా అనంతరం గంధ ప్రసాదాలను పంపిణీ చేశారు. దీంతో దాదాపు గంధమహోత్సవం విజయవంతం పూర్తయ్యింది. అయితే రొట్టెలు మార్పిడి కార్యక్రమ ం శనివారంనాడు అధికారికంగా కొనసాగి పండుగ ముగింపు జరుగుతోంది. పోలీసు అధికారులు గురువారం రాత్రి వరకు పొదలకూరురోడ్డు వద్ద ఏర్పాటు చేసిన రాకపోకల బారికేడ్లను పూర్తిగా తొలగించి రాకపోకలు యధాతధంగా ఈమార్గం గుండా సాగాయి. భక్తులు ఓ మోస్తారు ఉండటంతో ఈవాహనాల రాకపోకలతో భక్తులకు కొంత ఇబ్బందిగా మారింది. ఇందులో భాగంగా మాజీ మంత్రి నెల్లూరునగర శాసన సభ్యులు ఎ ల్ ల ం బ ో ం య న అనీల్‌కుమార్‌యాదవ్ వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి రెండో పర్యాయం 2024లో తిరిగి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ రొట్టెలు వదిలారు. అలాగే శుక్రవారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని భక్తులకు స్వయంగా అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వైయస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు పాల్గొన్నారు. తెలుగుదేశంపార్టీ మాజీ మంత్రి, తెలుగుపార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం బారాషాహీద్ దర్గాకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు



చేశారు. అనంతరం స్వర్ణాల చెరువులోకి దిగి నారా చంద్రబాబునాయుడు 2024లో ముఖ్యమంత్రి కావాలని రొట్టెలను వదిలారు.
ఆయన తెలుగు దేశంపార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు, మాజీ షేక్.అబ్దుల్ అజీజ్, పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసులను తిడితే హీరో అనుకుంటున్నావా?

## పరిటాల శ్రీరామ్‌పై ఎమ్మెల్యే తోపుర్తి ధ్వజం

**అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త బ్యూరో:** నువ్వేమైనా హీరో అనుకుంటున్నావా..? పరిటాల శ్రీరామ్. శాంతిభద్రతలను పరిరక్షిస్తున్న పోలీసు అధికారులను ఇష్టం వచిచనట్లు మాట్లాడతావా..? నువ్వు పోలీసులను కొడకా అంటే.. వారు నిన్ను రేయ్ నా కొడకా అనేందుకు సిద్దంగా ఉన్నారు. ఆ పరిస్థితికి తెచ్చుకోవద్దు. అవమానాల పాలవుతావు అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పరిటాల శ్రీరామ్‌కు హితవు పలికారు. శుక్రవారం అనంతపురం నగరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 1994 తరువాత రామగిరి, సికెపల్లి, కనగానపల్లి మండలాల ప్రజలు ప్రశాంతంగా రియల్ పోలీసింగ్ చూస్తున్నారు. రామగిరి సర్కిల్ పోలీస్‌లు ప్రస్తుతం తీసుకొంటున్న చర్యలు అభినందనీయం. పరిటాల కుటుంబం ఫ్యాక్షన్ పేరుతో రాప్తాడు, పెనుకొండ నియోజకవర్గాల ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టి సౌధాలు నిర్మించుకున్నారన్నారు. గతంలో పరిటాల రవీంద్ర దౌర్జన్యాలకు వంతపాడుతూ వారు ఇచ్చిన హిట్‌లిస్ట్‌ను పెట్టుకుని ఎన్‌కౌంటర్లు చేస్తూ పరిటాల కుటుంబం అంటే ప్రజల్లో భయం కలిగేలా వారి తరుపున క్రైమ్ చేసిన వారిని చూశారు. అలాంటి వారందరూ చరిత్రలో కలిసిపోయారని ఆయన అభిప్రాయపడ్డారు. పోలీసులు, అధికారులు, సూడో నక్సల్స్‌ను అడ్డుపెట్టుకుని రాజ్యాంగేతర శక్తులుగా ఆ ప్రాంతంలో చలామణి అవుతూ పరిటాల వర్గీయులు కనిపిస్తే ప్రజలు భయపడేలా, వారు కనుసైగ చేస్తే పారిపోయేలా అక్కడ పరిపాలించారన్నారు. మీ నియంతృత్వ ధోరణి, మీ ఫ్యాక్షన్‌నిస్టు ధోరణికి ఏళ్ల తరబడి పోరాటాలు చేసినా ఫలితం 2019 సార్వత్రిక ఎన్నికల్లో పరిటాల కుటుంబంని ప్రజలు తరిమి కొట్టారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు.

**నిష్పక్షపాతంగా పోలీసులు పనిచేస్తున్నారు..:**

సంఘ విద్రోహ శక్తులను ప్రోత్సహించే వారి వెన్నులో భయం పుట్టేలా రామగిరి సర్కిల్ పోలీసు అధికారులు పని చేస్తున్నారు. కాబట్టే ఈ ప్రాంతంలో నేరం చేయాలంటే ఈ రజు భయపడే పరిస్థితి నెలకొందని ఎమ్మెల్యే అభిప్రాయ పడ్డారు. కొన్ని క్రిమినల్ కేసుల్లోనే ముద్దాయిలను పరిటాల బంధువుల ఇంట్లో నుంచి బయటికి లాక్కొచ్చి అరెస్టు చేశారన్నారు. ఎన్ని సంవత్సరాలు నేరాలు చేసినా తమను ఎవరూ ఏమి చేయలేరనే పరిటాల సునీత అనుయాయులకు కౌన్సిలింగ్ ఇచ్చి కేసుల్లో ముద్దాయిలుగా చేర్చి కటకటాలపాలు చేశారన్నారు. పరిటాల సునీత తమ్ముడిని రౌడీషీటుగా పలకరించి నిలబెట్టించిన పోలీసులను చూశాం. ఈ ఆపంతంలో ఈ మధ్యనే శాంతిభద్రతలు కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు.

**అంతా బడాయి ఎందుకు :**

నా కొడకల్లారా అంటూ పోలీసు అధికారులను తిట్టే అంత పొగరు పరిటాల శ్రీరామ్‌కు ఎందుకు..? పోలీసులు మీ ఇంటి వద్దకు వచ్చి బండ బూతులు తిట్టలేరా..? అంత బడాయి ఎందుకు. ఈ ప్రభుత్వం మీకు రక్షణ కల్పిస్తోంది. మేము కాపాడుకుంటున్న ప్రాణాలు మీరు. అందుకనే గన్‌మెన్లు ఇచ్చాం. ఎక్కడైనా తిరిగే స్వేచ్ఛ నిచ్చాం. అంతమాత్రాన తాము ఏమి మాట్లాడినా చెల్లుబాటుఅవుతుందని అనుకోవద్దన్నారు. ఐదేళ్ల అధికారంలో మీరు ఏం చేశారు.. సంపాదన తప్పా టిడిపి పలానాలో పరిటాల కుటుంబం వారి మేనమామలు, బంధువులు ఆస్తులు సంపాదించుకున్నారని ఆయన ఆరోపించార. ఈ మూడేళ్లలో ప్రతిపక్షంలో ఉండి ఏమి చేసారు అని ప్రశ్నించారు. రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల కుటుంబం చరిత్రలో కలిసిపోయింది. మీ పార్టీ కూడా చరిత్రలో కలిసిపోయే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. అది చేస్తాం, ఇది చేస్తాం అంటే దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

# హత్యాయత్నం కేసులో తొమ్మిది మంది నిందితుల అరెస్టు

**- 7.65ఎంఎం పిస్టల్ -1 మ్యాగజైన్ -మొబైల్ ఫోన్లు - 9, నగదు రూ.4,500**

**- ప్రామిసరీ నోట్లు -2, బ్యాంక్ చెక్‌బుక్, పాస్‌బుక్ స్వాధీనం**

**నల్లగొండ, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ఈనెల 4వ తేదీన సాయంత్రం మునుగోడు పోలీస్‌స్టేషన్ పరిధిలో నిమ్మల స్వామిపైన జరిగిన కాల్పుల సంఘటనలో బి.వెల్లెంల జడ్పీహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ టీచర్‌గా పనిచేస్తున్న నిందితుడు ఏ1 భాలకృష్ణ తండ్రి పాపయ్య, ఏ2- న్మిల సంధ్య అదే స్కూల్‌ల్ మధ్యాహ్న భోజన వంట మనిషిగా పనిచేస్తున్నది అదే క్రమంలో నిమ్మల సంధ్యతో బాలకృష్ణ అక్రమంగా సాన్నిహిత్యం పెంచుకున్నాడు. వీరిద్దరూ నిమ్మల స్వామిని అందమొందించేందుకు పథకం చేశారు. దీనికి సంబందించి బాలకృష్ణ స్వామిని చంపడానికి రామస్వామిని సంప్రదించాడు. దీనికి రామస్వామి, పోల్ గిరి, రత్నాల వెంకటేష్‌లకు విషయం చెప్పి వారందరూ కలిసి రూ.3లక్షలను స్వామిని చంపుటకు ఒప్పందం కుదుర్చుకున్నారు. దీనికి బాలకృష్ణ అడ్వాన్స్‌గా వారికి 1,70,000 ఇచ్చి స్వామిని చపండానికి అతనిపైన నిఘా ఉంచేందుకు స్వామి దుకాణంతో పక్కన షెట్టర్ అద్దెకు తీసుకుని రామస్వామిని ఉంటాడు. రామస్వామి బాధితుడి షాపులో పనిచేస్తున యొయినుద్దీన్‌తో సన్నిహిత స్నేహాన్ని పెంచుకుని బాధిత స్వామి యొక్క కదలికలు చెప్పమని, ఇందుకోసం నీకు రూ.2వేలు ఇస్తానంటే అతను ఒప్పుకుని నిమ్మల స్వామిని చంపడానికి ప్రయత్నించారు. కానీ అది సాధ్యం కాలేదు. అప్పుడు బాలకృష్ణ తన డబ్బులు తిరిగి ఇవ్వాలి అనగా వారు తమ దగ్గర ఇప్పుడు లేవు అని ఒక్కో ప్రామీసరీ నోట్ ఇచ్చారు. తరువాత బాలకృష్ణ మళ్లీ ప్లాన్ చేసి తన ఇంట్లో ప్లంబింగ్ పనిచేసిన యూసుఫ్‌ను సంప్రదించి ఇట్టి విషయం చెప్పగా యూసుఫ్ తన స్నేహితుడైన అబ్దుల్ రెహమాన్ చెప్పగా వారు అంగీకరించారు. అప్పుడు అబ్దుల్ రెహమాన్ తన స్నేహితులు జహంగీర్‌పాషా, అసిఫ్‌ఖాన్‌లను నమ్మిల స్వామిని చంపడానికి బాలకృష్ణను 12లక్షల రూపాయలు అడగగా 11లక్షల రూపాయలు ఒప్పందం కుదురుచ్చుకుని అడ్వాన్‌గా 5లక్షల రూపాయలు ఇస్తారు(దీనిలో బాధితుని యొక్క భార్య సంధ్య 1లక్ష రూపాయలు ఇస్తుంది). నిందితులు ఈనెల 4వ తేదీన అబ్దుల్ రెహమాన్, జాహంగీర్‌లు టివిఎస్ మోటార్ సైకిల్‌పై నెంబర్ ఎపి09సికె3002 మునుగోడుకు వెళ్లి స్వామి యొక్క కదలికలపైన నిఘా పెట్టి సాయంత్రం ఉకొండి గ్రామం ఔట్ స్కర్ట్స్‌లో రెహమాన్ తన పిస్టల్‌తో స్వామిపైన మూడుసార్లు కాల్పులు జరిపి పారిపోయారు అని చెప్పడంతో వీరి పైన క్రైం నెంబర్ 086/2022యు/సెక్షన్ 120(బి), 307ఆర్/డబ్ల్యూ34ఐపిసి, పిఎస్ ఆయుధ చట్టంలోని సెక్షన్ 25,27) కింద కేసు నమోదు చేసి కేసును ఎస్పి గారు అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఏ1 నుండి ఏ4, ఏ6 నుండి ఏ10వరకు నిందితులను పట్టుకుని, ఆయుధం స్వాధీనం చేసుకున్నట్లు, నిందితులను శుక్రవారం జ్యూడీ షియల్ రిమాండ్‌కు తరలించామని, ఈ కేసు లో శాస్త్రీయ ంగా సకాలంలో విచారణ జరిపి నిందితులకు శిక్ష పడేలా చూస్తామన్నారు.

# నీరువిడుదల అవుతున్న శ్రీశైలం డ్యాం రిజర్వాయర్‌కు 4 లక్షల ఇన్‌ఫ్లో

**10 గేట్ల నుండి విడుదల అవుతున్న నీరు**

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు12, ప్రభాతవార్త** శ్రీశైలం రిజర్వయర్‌కు ఎగువ నుండి వరద నీరు 4,03,275 క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుంది. ఈ నేపధ్యాంలోనే జలశయం నుండి సాగర్‌కు నీటి విడుదల 4,36,259 క్యూసెక్కులు దిగువకు విడుదల చేయడం జరుగుతుంది. కాగా వరద నీరు శ్రీశైలం డ్యాంకు పోటేత్తతుండడంతో శ్రీశైలం 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒకోక్కటి 15 అడుగుల ఎత్తు మేరకు తెరచి 3,77,650 స్పిల్‌వే ద్వారా విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా వరద ప్రవాహావేగంతో జలసవ్వడిని సంతరించుకుంది. జలసవ్వడులతో ప్రకృతి సోయగాల నడుమ జలసిరులతో సాగిపోతుంది. సందర్శకులను పలకరిస్తుంది. పాల నురుగల సోయాగాలతో పచ్చని ప్రకృతి నడుమ ఉవ్వేత్తున ఎగిసిపడుతూ సందడి చేస్తుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్‌కు వరద ప్రవాహావేగం మరింతగా ఇన్‌ఫ్లో పుంజుకోవడంతో జలశయం అదికారులు అప్రమత్తమైయారు. కాగా శ్రీశైలం డ్యాంకు అత్యదిక క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుండడంతో రిజర్వయర్ నీటితో తోనికిసులాడుతుంది. అదే విధంగా జలశయం నుండి జాలువారుతున్న కృష్ణమ్మ అందాలను చూచేందుకు సందర్శకులు తాకిడి పెరిగింది. ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను తేరచి స్పిల్ వే ద్వారా 2,14,994 క్యూసెక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 27,943 క్యూసెక్కుల నీరు, సుంకేసుల నుండి 1,60,338 క్యూసెక్కుల నీరు, మొత్తం 4,03,275 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. ఈక్రమం లోనే శ్రీశైలం రిజర్వయర్ శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.60 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 213.4011.

# షార్‌లో ఆజాది కా అమృత్ మహోత్సవాలు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 12 ప్రభాతవార్త:** 75 ఏళ్ల స్వాతంత్ర్య భారత చరిత్రలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ సాధించిన అభివృద్ధి ఇంతా అంతా కాదు. స్వాతంత్ర్య భారత దేశంలోనే భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కార్యక్రమాలు పురుడు పోసుకున్నాయి. అగ్రరాజ్యాల ఆంక్షలను అధిగమించి స్వతంత్రంగా రాకెట్ విజ్ఞానం పెంచుకున్నారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆరంభమైన తర్వాత ఒక్క శ్రీహరికోట మాత్రమే కాకుండా దేశంలో ఎన్నో పరిశోధనా సంస్థలు ఆవిర్భవించాయి. వేలాది మందికి ఇస్రో ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా దేశంలోని అగ్ర నాయకుల సరసన వారికి స్థానం కల్పించింది. ఇస్రో ఇంతింతై వటుడింతై అన్నట్లుగా దేశాభివృద్ధికి కావాల్సిన ఉపగ్రహ తయారీ, ప్రయోగాలలో ఔరా అనిపించుకుంది. అది ఒక్కరోజుతో వచ్చిన ఘనత కాదు. ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఐఎస్ఆర్వో) అభివృద్ధి చెందినంతగా దేశంలోని మరే ఇతర సంస్థ కూడా ఈ స్థాయిలో రాణించి ఉండకపోవచ్చు. మన దేశంలో అంతరిక్ష పరిశోధన అవసరమా? అన్న వ్యాఖ్యలను అధిగమించి విదేశాలకు చెందిన ఉపగ్రహాలను సైతం మన అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి వినువీధికి నడిపించిన గఘన చరిత్ర మనది.

**గ్రహాల అన్వేషణకు సైతం :** వాతావరణ పరిస్థితుల అధ్యయనం, ప్రకృతి వైపరీత్యాలను పసిగట్టడం, సాంకేతిక వ్యవస్థను పటిష్టం చేసుకోవడం, దిక్సూచిగా ఉపయోగపడటం, విద్యావ్యాప్తికి దోహదపడటం, గూఢచర్యంగా సేవలు అందించడం... ఇలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ, విప్లవ, నిఘా, ఇతర రంగాలకు మాత్రమే కాకుండా మన ఉపగ్రహాలు సుదూర తీరంలోని గ్రహాల అన్వేషణకు కూడా ఉపయోగపడుతున్నాయి. చంద్రయాన్ అనే పేరుతో జాబిల్లి అన్వేషణ కోసం రెండు ఉపగ్రహాలను ప్రయోగించి ఉన్నారు. మంగళయాన్ పేరుతో అంగారక శోధనకు తొలి ప్రయత్నంలోనే గన్‌షాట్‌గా విజయం సాధించారు. ఇప్పుడు బుధ గ్రహం, శుక్ర గ్రహ శోధనల కోసం కూడా ఉపగ్రహాలను రూపొందిస్తున్నారు. మనకున్న సాంకేతిక పరిజ్ఞానం గ్రహాల శోధనకు సరిపోతుందా అన్న విమర్శలను ఎప్పుడో అధిగమించారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అభివృద్ధికి ఏ ఒక్కరి కృషి మాత్రమే కారణం కాదు. ఉత్తర భారతం నుంచి దక్షిణాది వరకు ఈ నేలలో జన్మించిన మహానుభావులు, శాస్త్ర కోవిదులు ఇందుకు తమ రేయింబవళ్ల పరిశోధన శక్తిని ధారబోశారు. ఎంతోమంది కృషి వల్ల, ప్రభుత్వ పెద్దల వల్ల ఈ అభివృద్ధి సాధ్యమైంది. చిన్న, ఇంకా చెప్పాలంటే సూక్ష్మ ఉపగ్రహాల నుంచి ఐదున్నర టన్నుల బరువైన ఉపగ్రహాలను సైతం మనం స్వయంగా తయారు చేసుకోగలిగాం. మినీ రాకెట్ల నుంచి అత్యంత బరువైన బాహుబలి రాకెట్లను సైతం రూపొందించుకుంటున్నది.

# ఈ నెల 25,26న కార్మికశాఖ జాతీయ సదస్సు : జిల్లా కలెక్టర్

**తిరుపతి కలెక్టరేట్, ఆగష్టు 12 ప్రభాతవార్త :** ఈ నెల 25,26న కార్మిక శాఖ జాతీయ సదస్సు తిరుపతిలో నిర్వహించనున్నారని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి సూచించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, జేసీ డీకే బాలాజీ, డీఆర్వో శ్రీనివాసరావు, ఆర్‌డీవో కనకనరసారెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి కేంద్ర పాలిత ప్రాంతాల నుండి కార్మిక శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు వంద మందికి పైగా రానున్నారని రెండు రోజుల పాటు స్థానిక తాజ్ హోటల్‌లో జరిగే జాతీయ సదస్సు విజయవంతం చేయాలని అనుభవం ఉన్న అధికారులే ఈ సారి కూడా లైజన్ అధికారులుగా, వివిధ కమిటిలకే అధికారులను నియమించనున్నామని అన్నారు. అధికారులకు కేటాయించిన విధులలో జాగ్రత్త వహించి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. శనివారం రాష్ట్ర కార్మిక శాఖ ప్రత్యేక కమీషనర్ కార్తికేయ మిశ్ర సమీక్ష నిర్వహించ నున్నారని, అనంతరం ఈ నెల 16న ఢిల్లీలో జరిగే ముందస్తు సమావేశానికి కూడా హాజరవ్వుతారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.

# పెద్ద ప్రజాస్వామ్య దేశం మనది - టిజి వెంకటేష్

## కర్నూల్ నగరంలో బిజెపి నేతల విభిన్న కార్యక్రమాలు



**కర్నూలు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** భారతదేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. భరతమాతకు మనమెంతో రుణపడి ఉన్నామని తీర్చుకునేందుకు జాతీయ నాయకుల సేవలను కొనియాడటం ఒక మార్గం అన్నారు. అందులో భాగంగా బిజెపి పార్టీ జాతీయ నాయకుల విగ్రహాలను శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టిందన్నారు. కర్నూలు నగరంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం విభిన్న కార్యక్రమాలు జరిగాయి. ఉదయం రాజవిహార్ సర్కిల్ లోని వివేకానందుని విగ్రహాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు టీజీ వెంకటేష్, పోలంకి రామస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, తదితర నాయకులతో కలిసిన బృందం శుభ్రపరిచింది, తర్వాత పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు, ఈ సందర్భంగా డిజి వెంకటేష్ దేశ సమగ్రత సౌభ్రాతత్వంపై మాట్లాడారు. భారతీయులుగా మనకున్న గుర్తింపును వాడుకోవడమే కాక దేశానికి కూడా సేవ చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆజాదిక అమృతోత్సవం వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. అదే క్రమంలో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన యువ సంఘర్షణ యాత్ర బైక్ ర్యాలీ సభకు టీజీ వెంకటేష్‌తో పాటు సోమ వీర్రాజు తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో తాను ఉండడం పూర్వజన్మ సుకృతం అన్నారు. సువిశాలమైన భారతదేశం ఎందరో నాయకుల త్యాగాల ఫలితంగా మనకు వచ్చిందన్నారు. కుల మతాలకు అతీతంగా దేశ స్వాతంత్రం సాధించుకున్నామని ఆయన వివరించారు. నాయకుల త్యాగాల ఫలాలను ఇప్పుడు మనం పొందుతున్నామన్నారు. దేశ ప్రజలు ముఖ్యమని భావించే పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆయన ప్రకటించారు. అటువంటి పార్టీలో ఉండడం పూర్వజన్మ సుకృతంగా ఆయన అభివర్ణించారు. స్వతంత్ర సమరంలో మతాలకతీతంగా పోరాటం చేశారని తర్వాత దేశ విభజన జరిగినప్పుడు కొందరు పాకిస్తాన్ కు వెళ్లిపోయారన్నారు. పాకిస్తాన్‌కు వెళ్లినవారు అక్కడ రెండవ తరగతి పౌరులు గానే గుర్తింపు పొందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే భారతదేశంలో మాత్రం అలాంటి పరిస్థితి లేదని ఇక్కడి మైనారిటీలకు ప్రత్యేక హక్కులు కల్పించి వారిని గుర్తిస్తున్నామని
ఆయన పేర్కొన్నారు. భారత దేశంలో ఉన్న గుర్తింపు ప్రతి ఒక్కరు గుర్తించాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు మాట్లాడుతూ దేశ ప్రజల్లో జాతీయ స్ఫూర్తి నింపేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాష్ట్రాలను సమన్వయం చేసుకుంటూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపట్టినట్లు సోము వీర్రాజు వివరించారు.

ఆధ్యాత్మిక అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహించేందుకు పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పోలంకి రామస్వామి, రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, చిరంజీవి రెడ్డి, హరీష్ బాబు, వినుషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

